క్లుప్తంగా

అండర్ 19 క్రికెట్‌లో రాణిస్తున్న చంద్రశేఖర్



డి.చంద్రశేఖర్

ఉంగుటూరు: మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డి.సత్య సూర్య చంద్రశేఖర్ అండర్ 19 స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ వారు నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీలో ఫైనల్స్‌లో రన్నర్స్‌గా నిలిచిన జట్టులో చంద్రశేఖర్ ఉన్నారు. ఇబ్రహీంపట్నంలో ఈనెల 24న నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఆడి సత్తా చాటాడు. సర్టిఫికెట్టు, సిల్వర్ మెడల్ సాధించాడు. ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు బుధవారం చంద్రశేఖర్‌ను అభినందించారు.

రోడ్డు నిర్మాణం.. తొలగిన ప్రయాణికుల ఇక్కట్లు



కూచింపూడిలో నిర్మించిన సీసీ రోడ్డు

పెదవేగి : కూచింపూడి గ్రామ ప్రజల దశాబ్దాల కలను దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నెరవేర్చారు. గ్రామం మధ్యలో ఉన్న ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక దుర్భరంగా మారి ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొనేవారు. రహదారి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అభివృద్ధికి సుమారు రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో కూచింపూడిలో నాణ్యతాప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మించారు. అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ప్రయాణికుల అవస్థలు తొలగిపోవడంతో సీసీ రోడ్డుకు నిధులు అందించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి రుణం తీర్చుకోలేనిదని గ్రామస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వాహన చోదకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శిగా రాంబాబు నియామకం



రాంబాబు

దెందులూరు: దెందులూరు మాజీ సర్పంచ్, సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేస్తున్న దెందులూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత మొటపర్తి రాంబాబును పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం నుంచి వచ్చిన నియామకం పత్రాలను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అందజేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నానికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ



విభిన్న ప్రతిభావంతులకు ట్యాబ్‌లు అందజేస్తున్న హెచ్‌ఎం ఎస్ఎన్ఎల్‌వీజీ శర్మ

దెందులూరు: విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కొవ్వలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్ఎన్ఎల్‌వీజీ శర్మ, సాల్వేషన్ ఆర్మీ హెచ్‌ఎం సీహెచ్ దాసు అన్నారు. బుధవారం నలుగురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను అందించారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు శ్రీదేవి, హేమలత, కేర్ టేకర్ రామలక్ష్మి ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ఉంగుటూరు: కాగుపాడు హైస్కూల్లోని పదవ తరగతి విద్యార్థులు 40 మందికి అదే స్కూల్లో టీచరుగా పనిచేస్తున్న యూటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ బుధవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. సత్యనారాయణను విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఏలూరు రూరల్: రూర్బన్ నిధులతో అభివృద్ధిని వేగవంతం చేయాలి స్టేట్ కో ఆర్డినేటర్ త్రినాథ్ కోరారు. బుధవారం ఆయన మరో కో ఆర్డినేటర్ వినోద్, మండల పరిషత్ ఇంజినీరింగ్ అధికారి ఏఈ కృష్ణమోహన్‌తో కలిసి ఏలూరు రూరల్‌లోని కోటేశ్వరదుర్గాపురం, ప్రత్తికోళ్లలంక, జాలిపూడి, గుడివాకలంకలోని పర్యటించారు. ఆయా గ్రామాల్లో కోట్ల రూపాయల రూర్బన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, ప్రహరీల అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులు వేగంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అవసరమైతే మరిన్ని రూర్బన్ నిధులతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయన జెడ్పీ సీఈఓ కె.సుబ్బారావును కలిసి పనులపై చర్చించారు. ఏలూరు ఎంపీడీఓ బి.ప్రణవి పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు



ఉంగుటూరు: ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



పెదపాడు: కలపర్రులో క్రీడా సామగ్రి అందజేసిన సర్పంచ్ వట్రపు విష్ణుతులసి తదితరులు

ఉంగుటూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఉంగుటూరులో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలను ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఉంగుటూరు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎంపీపీ కొద్ది సేపు క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, అధికారులు పాల్గొన్నారు. ఎ.గోకవరంలో నిర్వహించిన క్రీడా పోటీలను సర్పంచ్ మిద్దె సత్యవతి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమాల్లో ఆడుదాం ఆంధ్ర ఒకటన్నారు. ప్రతి వ్యక్తి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడలు అందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవదాసు విజయ నిర్మల, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆడుదాం ఆంధ్ర

పెదపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెదపాడు మండలలోని ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు క్రీడా పోటీలు ప్రారంభించారు. వట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, అప్పనవీడులో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్ పాల్గొని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు సర్పంచ్‌లతో ప్రారంభించారు. కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వట్రపు విష్ణు తులసి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం వారికి క్రీడా పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు వట్రపు కోటిరెడ్డి పాల్గొన్నారు. పెదపాడులో రెండో రోజు బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాకారపు వినోద్‌కుమార్ వీఆర్వో నజరాజన్‌దాసు పాల్గొన్నారు.

పోతునూరు ఉన్నత పాఠశాలలో

దెందులూరు: ఆడుదాం- ఆంధ్ర పోటీలు మండలంలో గ్రామాల్లో అన్ని సచివాలయాల పరిధిలో కొనసాగుతున్నాయి. బుధవారం దెందులూరు సచివాలయం 1, 2 పరిధిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో సచివాలయం-3 విజయం సాధించింది. విజేతలను దెందులూరు ఫిజికల్ డైరెక్టర్ రాధ, గ్రామ కార్యదర్శి పూర్ణిమ అభినందించారు. పోతునూరు ఉన్నత పాఠశాలలో ఏ, బీ సచివాలయాల్లో పరిధిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. బీ-సచివాలయం టీం విజయం సాధించింది. విజేతలను ఫిజికల్ డైరెక్టర్ ఎం.కృష్ణారావు, కార్యదర్శి షరీఫ్ అభినందించారు.



భీమడోలు: కబడ్డీ ఆడుతున్న యువ క్రీడాకారులు

యువతలో జోష్ నింపిన ఆడుదాం ఆంధ్రా

భీమడోలు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రెండో రోజు బుధవారం ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగింది. క్రీడాపోటీలు యువతలో జోష్‌ను నింపింది. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఆగడాలలంక గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో 18 టీములు పాల్గొని తమ ప్రతిభను చూపాయి. వారిలో ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసారు. భీమడోలులో 6, గుండుగొలను 3, పూళ్ల 6, ఆగడాలలంక 3 టీములు తల పడ్డాయి. తొలుత పూళ్లలో ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, భీమడోలులో తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, ఆగడాలలంకలో ఈఆర్ఆర్‌డీ ఏ.సుందరి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పీడీలు కృష్ణారావు, వెంకటేశ్వరరావు జట్టులోని క్రీడాకారులను నిబంధనలు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు పాల్గొన్నారు.



పెదవేగి : కొప్పాక జెడ్పీ హైస్కూల్లో పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ

ఉత్సాహంగా పోటీలు

పెదవేగి : మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పెదవేగి మండలంలోని కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి జీవీవీ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవీవీ సత్యనారాయణ, ఎంపీడీఓ జి. రాజ్‌మనోజ్, తాహసీల్దార్ ఎన్.నాగరాజు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ముందుగా రిబ్బన్‌ను కట్ చేసి, క్రీడాకారులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న సీఎం జగన్

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- భీమడోలులో గడపగడపకు మన ప్రభుత్వం



భీమడోలులో వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు: ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 226వ రోజైన బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. భీమడోలులోని హైస్కూలు రోడ్డు, సోమకాలనీ, ఇందిరాకాలనీల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జగనన్న కాలనీలు, అమ్మ ఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు మహిళలకు అమలు చేయడం ద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాము సునీత, జెడ్పీటీసీ తుమ్మగుంట భవాని, ఎంపీపీ కనుమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, నియోజకవర్గ జగన్‌సేవాదళ్ కన్వీనర్ తుమ్మగుంట రంగ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జిల్లా వైసీపీ నేత డాక్టర్ పాము మాన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆళ్తి శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీలు ఆళ్తి గోపి, గంటా శ్రీనివాసరావు, పాల్నాటి శ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సచివాలయాల కన్వీనర్ ఆళ్తి సురేష్, అంబటి నాగేంద్ర ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీల సేవలు అమోఘం



అంగన్‌వాడీల సమస్యలు వినివినతి పత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీల సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల సంరక్షణకు వారు తీసుకునే జాగ్రత్తలు అమోఘమని ఆయన చెప్పారు. సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇళ్ళ ముట్టడిలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి వినతిపత్రం అందించి, తమ సమస్యలను విన్నవించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వారి డిమాండ్లను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపి, ప్రసాద్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, వి.బేబి రాణి, ఎం.కష్ణవేణి, కె.నిర్మల, వరలక్ష్మి, రంగమ్మ, సీతామహాలక్ష్మి, శారద, హెల్పర్స్ అధ్యక్షురాలు మేరీలత, దెందులూరు నియోజకవర్గంలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నేడు గోపన్నపాలెంలో ప్రారంభోత్సవాలు

దెందులూరు: గోపన్నపాలెంలో గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, గ్రామంలోని వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులందరూ, అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు భీమడోలులో 'గడపగడపకు'

భీమడోలు: భీమడోలు సచివాలయం 2 పరిధిలోని బీసీ కాలనీలో రెండోరోజు ఈనెల 28వ తేదీ గురువారం సాయంత్రం 4గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు భీమడోలు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం

గణపవరం: గణపవరం పీహెచ్‌సీ పరిధిలో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని సీహెచ్‌వో జాలాది విల్సన్ అన్నారు. బుధవారం గణపవరం పీహెచ్‌సీ పరిధిలో కుష్టువ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి వార్డు పరిధిలో 28 మంది వలంటీర్లు, 28 మంది ఆశ వర్కర్లు ఒక టీమ్‌గా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి పరీక్షిస్తారన్నారు. వైద్యసిబ్బందికి ప్రజలు సహకరించాలనికోరారు.

ఎంపీటీసీ కుటుంబానికి ఎమ్మెల్యే కొఠారు పరామర్శ

దెందులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం కొవ్వలిలో ఎంపీటీసీ గౌరిపర్తి వరలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరలక్ష్మి తల్లి ఇటీవల మృతి చెందిన సంగతి విదితమే. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు గౌరిపర్తి రంగారావు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగిస్తాం



భీమడోలు మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, నాయకులు

భీమడోలు: ఉంగుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించేందుకు యువత నడుంబిగించిందని మండల యువజన విభాగం అధ్యక్షుడు మద్దుల రాజా అన్నారు. భీమడోలు సర్పంచ్ పాము సునీత క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల యువజన విభాగం కార్యవర్గ కమిటీని ఆయన ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడిగా పచ్చా లక్ష్మీనారాయణ, చిలువూరి సూరప్పరాజు, ప్రధాన కార్యదర్శులుగా కొడవలి రవికుమార్, ఎడ్ల దుర్గ ప్రసాద్, మేడిశెట్టి వెంకటాచలం, అడబాల శ్రీనివాసరావు, 8 మంది కార్యదర్శులు, 8 సంయుక్త కార్యదర్శులతో మండల కమిటీని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎం.రాజా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరలా సీఎంగా, పుప్పాల వాసుబాబును ఎమ్మెల్యేగా గెలిపించేందుకు యువత శాయశక్తుల కృషించి పని చేస్తుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ యుద్ధ సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు.

అయోధ్య శ్రీరామకల్యాణ అక్షింతలతో ఊరేగింపు



భీమడోలులోని వేంకటేశ్వర ఆలయం నుంచి అక్షింతల కలశాలను నెత్తిన పెట్టుకుని వెళ్తున్న భక్తులు

భీమడోలు: అయోధ్య పవిత్ర శ్రీరామ కల్యాణ అక్షింతలు గ్రామాలకు పంపిణీ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. భీమడోలు వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలందుకుంటున్న పవిత్ర శ్రీరామ కల్యాణ అక్షింతలును విశ్వహిందూ పరిషత్, రామదండు, అయోధ్య శ్రీరామక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రం భీమడోలు నుంచి గ్రామాలకు పంపిణీ పంపిణీ చేసారు. దీనితో గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీరామ జపనామస్మరణతో గ్రామం మార్మోగింది. తొలుత అర్చకులు ప్రత్యేక పూజలు చేసారు. అక్షింతలకు విశేష పూజలు చేసి అక్కడి నుంచి 125 కిలోల అక్షింతలను 24 గ్రామాలకు 24 కలశాల్లో అయా గ్రామాల ప్రతినిధులకు అందజేసారు. వాటిని అయా గ్రామాల ప్రతినిధులు ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి 17వ తేదీలోపు ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ అక్షింతలను అందిస్తామన్నారు. అనంతరం పూళ్ల, సూరప్పగూడెం, గుండుగొలను గ్రామాలకు నిర్వాహకులు వాటిని తీసుకుని వెళ్లి తమ శ్రీరామ భక్తిని చాటుకున్నారు. మండల ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ సత్యేంద్ర, మండల ఉపప్రముఖ్ పేరిచర్ల సునీల్‌రాజు, కార్యదర్శి సీహెచ్ జయరాజు, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు ఉండి వీరకృష్ణ, సర్పంచులు ఏపూరి భానుదీపిక, గుడివాడ నాగగౌతమి, జల్లూరి వెంకట నరసమ్మ, అప్పక రాంబాబు, తుమ్మల ఉమామహేశ్వరరావు, వై.ఏడుకొండలు, కొండా గంగరాజ్‌కుమార్, మామిడిపల్లి కృష్ణకుమారి, పచ్చా వెంకటేశ్వరరావు, లింగంపల్లి మణికంఠ, శ్రీమన్నారాయణ, డోకల చిన్నారావు, కొల్లి ప్రసాద్, ఎం.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ శ్రేణుల విస్తృత సమావేశం

దెందులూరు: దెందులూరు ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధ్యక్షతన ఏలూరు రూరల్ మండలం వైఎస్సార్ సీపీ విస్తృత సమావేశం నిర్వహించనున్నట్టు ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు తేరా ఆనంద్ తెలిపారు. జనవరి 3 నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఏలూరు రూరల్ మండలంలో నిర్వహించే ప్రజాఆశీర్వాద పాదయాత్రపై సమావేశంలో చర్చిస్తామన్నారు. ఏలూరు రూరల్ మండలం పరిధిలోని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నివిభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

మహిళాభివృద్ధితోనే సమాజ ప్రగతి

గణపవరం: మహిలంతా విద్యావంతులైతే ఆ ఇంటితోపాటు సమాజం కూడా ప్రగతి పథంలో నడుస్తుందని పలువురు అన్నారు. బుధవారం గణపవరం మండలం కాశిపాడులో బేటి బచావో, బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్యామిలీ వైద్యాధికారి సంతోష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆడ పిల్లలను చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎంలు ప్రసాదరావు, టీఎస్‌పీ రంగనాయకులు, ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది నామాల రాజు, సుబ్బలక్ష్మి, ఆర్డీ రామారావు పాల్గొన్నారు.

ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు



ఎ.గోపవరంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో జలజీవన్ మిషన్ పథకంలో రూ.30 కోట్ల వ్యయంతో మంచినీటి పథకాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం గణపవరం మండలం ఎ.గోపవరం, వల్లూరులో రూ.75 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పథకంలో నిర్మించనున్న రక్షిత మంచినీటి పథకాలకు ఆయన శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లేరు తీర ప్రాంతమైన ఉంగుటూరు నియోజకవర్గంలో నీటి కాలుష్యం సమస్య తీవ్రంగా ఉందని, ముఖ్యంగా ఆక్వా రంగం విస్తరించడంతో పంట కాల్వలు, మంచినీటి వనరులు కాలుష్యం బారిన పడుతున్నాయన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు మంచినీటి చెరువులకు పంట కాల్వల ద్వారా కాకుండా ప్రత్యేక పైపులైనుల ద్వారా నీరు నింపుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఫిల్టర్‌బెడ్లు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చామని, మైక్రో ఫిల్టర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జలజీవన్ మిషన్ పథకంలో శివారు ప్రాంతాలకు నీరు అందించడం, పాత పైపులైనుల మార్పు, కొత్త పైపులైన్ల నిర్మాణం, వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రూ.3వేల కోట్ల వ్యయంతో ప్రత్యేక వాటర్‌గ్రిడ్ పథకానికి ప్రభుత్వం రూపకల్పన చేసిందని చెప్పారు. ఏ గ్రామంలోనూ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, జగనన్న కాలనీలకు విద్యుత్ సదుపాయాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, వల్లూరు, గోపవరం సర్పంచ్‌లు ముచ్చర్ల వేణు, పాతంశెట్టి పద్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, మండల సచివాలయ సారథుల కన్వీనర్ మద్దాల రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథ్‌రాజు, సొసైటీ చైర్మన్ పుల్లేటి నాగరాజు, పార్టీ నాయకులు పాతంశెట్టి శ్రీను, వడ్డి ఉమ, జిల్లా వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మారిశెట్టి అబ్బులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నాయుడుగూడెంలో డ్రెయినేజీల నిర్మాణం

పెదపాడు: నాయుడుగూడెంలో సీసీ డ్రెయినేజీల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు డ్రెయినేజీ నిర్మాణ పనులను పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ పర్యవేక్షిస్తున్నారు. నాయుడుగూడెంలోని కేవీకే పురంలో జిల్లా పరిషత్ నిధులతో వారం రోజులుగా డ్రెయినేజీలు నిర్మిస్తున్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

భీమడోలు: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు అన్నారు. పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కేవీవీ సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కేఎంజీ పుల్లారావు, మండల అధ్యక్షుడు మండే సుధాకర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఫాదర్ తోట అంథోని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీడీ కాలనీలో ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన సెయింట్ అంథోని పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూమిపై స్వచ్ఛమైన పర్యావరణం, ఆరోగ్యకరమైన ప్రాణ వాయువు కావాలంటే ఖచ్చితంగా మొక్కలు పెంచాలని సూచించారు. లయన్స్ జిల్లా గవర్నర్ గెట్టం మాణిక్యాలరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చుక్క అవినాష్, సీహెచ్ కుమార్ పాల్గొన్నారు.